

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 306 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 08, అక్టోబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కష్టపడ్డ విలువలు.. కలకాలం నిలిచిపోతాయి !




కష్టానికి వచ్చిన ఫలితాలను కలకాలం కాపాడుకోవాలి
నిజాయితీకి ఎవరు కితాబివ్వాల్సిన అవసరం లేదు
పరిస్థితులకు అనుకూలంగా పట్టు సాధించాలి
గౌరవం కాపాడుకోవాలంటే నిజాయితీగా బతకాలి
సమాజం మనకు ఇచ్చిన గౌరవానికి సగౌరవంగా జీవించాలి
అధికార పదవులు వస్తుంటాయి పోతుంటాయి
సమాజం కోసం నిజాయితీగా నిలబడడం గర్వించదగ్గ విషయం
శాసించినోనిదే రాజ్యం అనే సమాజంలో జీవిస్తున్నాం
పది మంది మెప్పు కన్నా సమాజ శ్రేయస్సే ప్రామాణికంగా జీవించాలి
జాతీయ ఎడిటర్స్ సంఘం తెలంగాణ అధ్యక్షునిగా మరో అవకాశం రావడం ఆనందం
సంఘ సేవ సమాజ సేవ పరువు ప్రతిష్ట లాంటివి : డాక్టర్ బరిగెల శివ



**కష్టపడి సాధించిన విజయాలను విలువలతో కాపాడుకోవాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. నిజాయితీగా జీవించడమే వ్యక్తికి శాశ్వత గౌరవాన్ని అందించే మార్గమని పేర్కొన్నారు. అధికార పదవులు వస్తుంటాయని, పోతుంటాయని.. బాధ్యత** మాత్రం నిరంతరం కొనసాగాలని స్పష్టం చేశారు. సమాజం ఇచ్చిన గౌరవానికి సగౌరవంగా జీవించడమే ప్రతి ఒక్కరి ధర్మమని అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు రెండోసారి అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలకు రాష్ట్ర అధ్యక్షులను నియమించడం ద్వారా సంఘాన్ని మరింత విస్తరిస్తున్నట్లు తెలిపారు. జై భీమ్ సంస్థ ద్వారా రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి కొనసాగుతుందని వెల్లడించారు. జర్నలిస్టులు, సంపాదకుల హక్కులు, గౌరవం, సమస్యల పరిష్కారానికి మరింత నిబద్ధతతో పనిచేస్తామని చెప్పారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)






2

## పోరాటం ఆగదన్న రేవంత్‌రెడ్డి.. ఢిల్లీ పోలీసుల తీరుపై అసహనం

రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
రాహుల్‌ను కలిసేందుకు వెళ్లిన రేవంత్‌రెడ్డిని అడ్డుకున్న పోలీసులు
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుందని వెల్లడి
ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపణ
ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టీకరణ

7



## దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు

30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ
కరీంనగర్ జోన్ పరిధిలో 3,533 ప్రత్యేక బస్సుల ఏర్పాటు
హైదరాబాద్ జోన్ నుంచి 2,155, గ్రేటర్ హైదరాబాద్ నుంచి 1,312 సర్వీసులు
అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో అధిక రద్దీ ఉంటుందని అంచనా
తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు

2






## జై భీమ్ న్యూస్ ఎఫెక్ట్

### సీకేఎం కళాశాల వివాదానికి తెర..

విద్యార్థినుల ఫిర్యాదులపై విచారణ..
కలెక్టర్ కమిటీ పరిశీలన, అధికారుల విచారణ అనంతరం కీలక పరిణామం
'ఆన్ డ్యూటీ' రద్దు చేసి భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు..

3

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

రూ.40 వేల కోట్ల భారం ఎవరిది?
అని ప్రశ్నించిన డిప్యూటీ సీఎం
బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ నిర్మించారని భట్టి ఆరోపణ
గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఉన్నా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని వెల్లడి
బీఆర్ఎస్ హయాంలో బొగ్గు ఒప్పందాలు అమలు కాలేదని విమర్శ
జెన్‌కో, ట్రాన్స్‌కో ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భట్టి విక్రమార్క



2

## పూట గడవని వేతనం దేనికి

### సకాలంలో అందని స్వల్ప జీతాలు

పండుగ పూట మానసిక వేదన అనుభవించాల్సిందేనా
నాలుగు నెలలుగా జీతాల్లేవు..
పండుగ పూట పస్తులేనా?సాంఘిక సంక్షేమ గురుకుల పార్ట్‌టైం టీచర్ల ఆవేదన జూన్‌లో డెమో ద్వారా విధుల్లో చేరిన 574 మందికి అందని వేతనాలు
ఐఎఫ్ఎంఎస్ లో వివరాలు నమోదైన వారికే జీతాలు..
మిగిలిన వారికి ఎదురుచూపులు
వేతనాల పెంపుపై బోర్డు అజెండాతో చిగురించిన ఆశలు



OFFICE OF THE SECRETARY
TELANGANA SOCIAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS
SOCIETY, HYDERABAD

CIRCULAR

Rc No ACD1/PTT/1/2025 — Dated : 17.06.2026

Sub : TGSWREIS – Academic – I – Engaging part time teachers in the Regular sanctioned vacant posts in all TGSWR Institutions through the District Collectors for the academic year 2026-27 – Certain instructions issued – Reg.

Ref : 1.Lr.No. TSWRWS-GAD/9/2026, dated:06.06.2026 from the Secretary(FAC) to the Secretary Finance Department.
2.Lr.No.TSWRES-GAD/RECT/1/2025,dated:02.06.2026 fromthe Secretary(FAC) to Secretary to Government SCDD.
3.The cadre wise vacancy position submitted by the Zonal Officers for the academic year 2026-27.

* * * *

The attention of all the State officer, Multi Zonal Officers, Zonal Officers and Principals of TGSWR Institutions is invited to the subject and reference cited.

It is to inform that, the TGSWR Institutions have been reopened on 01.06.2026 and 15.06.2026 for intermediate and class V to X respectively for the academic year 2026-27.

Further, admissions into class V and backlog vacancies from class VI to IX admissions are provided in two phases for the academic year 2026-27 have been filled. For Intermediate 1st year admission are provided in Phase – I and the Phase – II is released on 15.06.2026. The reporting time for the Phase – II candidates is till 21.06.2026.

In view of the above, as per the data submitted by the Zonal Officers, there are 550 vacancies in various designations in all TGSWR Institutions. Therefore, all the Zonal Officers are hereby instructed to fill all the regular sanctioned posts vacant with part time teachers by approaching the District Collectors immediately. The details are as follows:

| S.No | Designation | No of vacancy |
|---|---|---|
| 1 | TGT | 106 |
| 2 | PGT | 105 |
| 3 | JL | 222 |
| 4 | DL | 40 |
| 5 | PET/PD | 19 |
| 6 | ART/Craft/Music | 31 |
| 7 | HS | 9 |
| 8 | Librarian | 18 |
| | TOTAL | 550 |

All the State Officer, Multi Zonal Officer and Zonal Officers are instructed to follow the instructions scrupulously and see that all the regular sanction posts vacant are filled with part time teachers without fail.

Sd/-
SECRETARY(FAC)
for SECRETARY

To
All the State Officer, Multi Zonal Officer and Zonal Officers.
Copy to all the Principals of TGSWR Institutions
Copy to file.

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కష్టపడ్డ "విలువలు" కలకాలం నిలిచిపోతాయి

## గిన్నిస్ రికార్డు సాధించిన శంకర్‌కు సీపీ అభినందనలు

**కరాటే మాస్టర్ శంకర్ సాధించిన అరుదైన రికార్డు**
**శంకర్ ఘనత కృషి, పట్టుదలకు నిదర్శనం**
**యువతకు ఆదర్శంగా నిలిచిన శంకర్ కరాటే పోరాట పటిమ**
**ప్రత్యేకంగా అభినందించిన వరంగల్ సీపీ శ్వేత ఐపీఎస్**
**ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరం: శంకర్**



**హనుమకొండ, జై భీమ్ న్యూస్:**

కళను గౌరవంగా నేర్చుకొని సమాజానికి అంకితం చేయడంలో నయీంనగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ శంకర్ అరుదైన రికార్డు సాధించడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. నిరవధికంగా ఆరు గంటల పాటు కరాటే ప్రదర్శన నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సాధించిన హనుమకొండ నయీంనగర్‌కు చెందిన కరాటే మాస్టర్ శంకర్ తన ఘనతను వరంగల్ సీపీ శ్వేత దృష్టికి తీసుకెళ్లగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఆగస్టు 16న చెన్నైలో జరిగిన పోటీలో శంకర్ ఈ ఘనత సాధించారు. కఠోర సాధన, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో రాణించడం తెలంగాణకు గర్వకారణమని సీపీ శ్వేత పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శంకర్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఇంతటి స్థాయికి చేరుకోగలిగానని, తన ఘనతలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తన ప్రతిభను గుర్తించి అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో యువత క్రమశిక్షణను అలవర్చుకోవడంతో పాటు విద్యార్థినులు ఆత్మరక్షణ, శారీరక రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడంపై ఆసక్తి కనబరుస్తూ వ్యక్తిగత రక్షణతో పాటు సమాజ రక్షణలో భాగస్వాములు కావాలని శంకర్ పిలుపునిచ్చారు.

## దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు

**30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ**
**కరీంనగర్ జోన్ పరిధిలో 3,533 ప్రత్యేక బస్సుల ఏర్పాటు**

**హైదరాబాద్, అక్టోబర్ 7:**

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికులు తమ స్వగ్రామాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు బుధవారం ప్రకటించింది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం కరీంనగర్ జోన్ పరిధిలో అత్యధికంగా 3,533 బస్సులు ఏర్పాటు చేయగా, ఇందులో ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1,175, వరంగల్ 530, ఖమ్మం 678 బస్సులు ఉన్నాయి. హైదరాబాద్ జోన్ నుంచి 2,155 బస్సులు అందుబాటులో ఉండగా, మహబూబ్‌నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440 సర్వీసులు నడపనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి మరో 1,312 ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేస్తుండగా, తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, హాస్టళ్లు, కళాశాలల నుంచి కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఏర్పడి ముందస్తుగా బుక్ చేసుకుంటే, వారి వద్దకే బస్సును పంపి పికప్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సురక్షితంగా తమ స్వస్థలాలకు చేరుకోవచ్చని అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సు సర్వీసులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించిన టికెట్ ధరలు అమలు చేయనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

**హైదరాబాద్, అక్టోబర్ 7:**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40 వేల కోట్ల భారం మోపారని ఆరోపించిన ఆయన, ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడం సరికాదని, పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని భట్టి గుర్తుచేశారు. అయితే ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని తెలిపారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నుల బొగ్గు, మిగిలిన అవసరాలను దిగుమతుల ద్వారా తీర్చుకునేలా ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, బీఆర్ఎస్ హయాంలో వాటిని అమలు చేయలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే యాదాద్రి ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే అంశంపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. ఇదిలా ఉండగా జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**కష్టానికి వచ్చిన ఫలితాలను కలకాలం కాపాడుకోవాలి.**
**నిజాయితీకి ఎవరు కితాబివ్వాల్సిన అవసరం లేదు.**
**పరిస్థితులకు అనుకూలంగా పట్టు సాధించాలి.**
**గౌరవం కాపాడుకోవాలంటే నిజాయితీగా బతకాలి.**
**సమాజం మనకు ఇచ్చిన గౌరవానికి సగౌరవంగా జీవించాలి.**
**అధికార పదవులు వస్తుంటాయి పోతుంటాయి.**
**సమాజం కోసం నిజాయితీగా నిలబడడం గర్వించదగ్గ విషయం.**
**శాసించినోనిదే రాజ్యం అనే సమాజంలో జీవిస్తున్నాం.**
**పది మంది మెప్పు కన్నా సమాజ శ్రేయస్సే ప్రామాణికంగా జీవించాలి.**
**జాతీయ ఎడిటర్స్ సంఘం తెలంగాణ అధ్యక్షునిగా మరో అవకాశం రావడం ఆనందం.**
**సంఘ సేవ సమాజ సేవ పరువు ప్రతిష్ట లాంటివి.**
**డాక్టర్ బరిగెల శివ.**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సమాజంలో ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.జాతీయ ఎడిటర్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల వారిగా అధ్యక్షుల నియామకాన్ని ఎన్నుకొనగా తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షునిగా డాక్టర్ బరిగెల శివ నియామకం కావడం పట్ల తన సంస్థలో పనిచేస్తున్న జై భీమ్ ప్రతినిధులు జై భీమ్ కుటుంబ సభ్యులు ఎంతో గర్వపడుతూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ స్పందిస్తూ జై భీమ్ సంస్థను స్థాపించుకున్నప్పుడు దేశవ్యాప్తంగాను ప్రపంచవ్యాప్తంగాను జై భీమ్ నినాదంతో పాటు జై భీమ్ ఆశయాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను మేలులను దేశ ప్రజలతో పాటు ప్రపంచ ప్రజలు గర్విస్తూ గుర్తించుకునే విధంగా పాటుపడాలనే ఏకైక సదుద్దేశంతో జై భీమ్ సంస్థ నిర్మించబడిందని విశ్వాసంతో చెప్పగలమన్నారు.అలాంటి సందర్భంలోనే జాతీయ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల అధ్యక్షులు నియామకం జరుగుతుండగా నాపై ఎంతో నమ్మకంతో రెండవసారి తెలంగాణ రాష్ట్ర ఎడిటర్స్ సంఘం అధ్యక్షునిగా నియామకం చేయడం కృతజ్ఞుడనని తెలిపారు.సమాజంలో ప్రతి వ్యవస్థలో ఎంతో కష్టపడి ఎదిగే వ్యక్తులు ఉంటారని అలా ఎదుగుతున్న వ్యక్తుల శ్రమ కష్టం విలువలు కేవలం అనుభవించే వాళ్లకు మాత్రమే తెలుస్తాయని వ్యక్తిగతంగా ఎదుగుతున్న సందర్భంలో ఎన్నో ఆటంకాలు ఎన్నో అవరోధాలు ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందాలు ఎన్నో నిరుత్సాహాలు ఎన్నో మానసిక వేదనలు ఎన్నో ఆర్థిక అసమానతలు వెంటాడుతాయని పేర్కొన్నారు.కష్టపడి సాధించుకున్న విజయాలు కలకాలం నిలుచుకోవాలంటే నిజాయితీగా జీవించడం ఒక్కటే మార్గమని అంతకుమించి వేరే ఏది చెప్పాల్సిన పనిలేదు అన్నారు.సాధ్యమైనంత మేర ప్రతి ఒక్కరికి మేలుకరంగా జీవించడం గొప్ప వ్యక్తులకు ఉండే ప్రథమమైన లక్ష్యం అన్నారు.అదే సందర్భంలో సమాజం కోసం జీవిస్తూ సమాజం మేలుకొరకు పాటుపడడం అద్భుతమైన లక్ష్యంగా అభివర్ణించగలమన్నారు.కష్టపడి ఎదగాలంటే మానసికంగాను ఆత్మీయంగాను విశ్వాసం గాను నిజాయితీపరంగాను ఎంతో పటిష్టతను కలిగి ఉండాలని అలాంటివి కలిగి ఉన్నప్పుడే ఎంతటి కష్టమైనా విజయం సైతం మనల్ని వరించగలదని అభివర్ణించారు.రాష్ట్రంలో ఎంతో గొప్ప వాళ్ళు ఎంతో పలుకుబడి కలిగిన వాళ్ళు సంవత్సరాల కొద్ది రాజకీయ పలుకుబడితో జర్నలిజం చేసిన వాళ్ళు ఉన్నప్పటికిని నా కష్టాన్ని నా శ్రమను నా పోరాటాలను అతి సన్నిహితంగా గమనిస్తూ నన్ను రెండవసారి జాతీయ ఎడిటర్స్ సంఘం తరపున తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షునిగా ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం కల్పించడం గర్వపడుతున్నాను అన్నారు.అధికార పదవులు ప్రతి వ్యక్తిలో బాధ్యతను పెంచాలి తప్ప పదవులను ఆస్వాదిస్తూ పదవులను అనుభవిస్తూ పదవులలో గర్వాన్ని పెంచుకుంటూ పదవులతో సమాజానికి విరుద్ధమైన పనులు చేయకూడదని తన వ్యక్తిగతమైన అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.విలువలతో కూడిన జీవితాన్ని జీవిస్తున్నప్పుడు మనకు మనం ఆస్వాదించే అనుభూతి సమాజంలో ఎవరికి దొరకదని గర్వంగా చెప్పగలమన్నారు.నేటి దినాల్లో చుట్టుపక్కల సమాజం నిజాయితీగా బ్రతుకుతున్న వ్యక్తులను ఎంతటి ఘోరంగా పరిగణిస్తుందో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో సన్నివేశాలను చూడగలమన్నారు.సమాజాన్ని ఒక మోస్తారు రూపంలో నాశనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్ప సమాజానికి అంకితభావంతో పని చేస్తూ సమాజం గుర్తింపులో భాగమైన మనం సమాజ విలువలకు సరితూగే విధంగా జీవించడం,జీవించలేకపోవడం కేవలం ప్రజలు మాత్రమే నిర్ధారించే అంశపు పరిగణలోనికి వస్తాయని గుర్తు చేశారు.ప్రధాన మంత్రి మీద,తెలంగాణ ముఖ్యమంత్రుల మీద రాజకీయ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచి నా ప్రత్యేక కథనాలతో సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన సందర్భాలను జీవితాంతం గుర్తుంచుకోగలనన్నారు. గొప్పగా జీవించాలనే ప్రతి ఆలోచన మనిషి భావాలను మనిషి స్వభావాలను సమాజానికి అంకితం చేయబడే విధంగా చేస్తాయన్నది మాత్రం బలంగా విశ్వసిస్తామన్నారు.భారత రాజ్యాంగం పది కాలాలపాటు నిలబడడం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని పోరాటాలు చేసినా ఎన్ని నిందలు అనుభవించిన తక్కువేనని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహానుభావుని ఆశయాలను జై భీమ్ సంస్థ రూపంలో మోయగలుగుతున్నందుకు అంతకన్నా గర్వం ఇంకేం కావాలంటూ మనస్సాక్షిని దృఢపరుచుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన మొదలుకొని నేటి వరకు నా జర్నలిజం ప్రస్తానాన్ని కాపాడుకోగలుగుతున్నందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని గుర్తు చేశారు.నా సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో పాటు వృత్తి పట్ల అంకితభావాన్ని పెంపొందించడం పట్ల ఎక్కడా వెనకకుపోవడం లేదని హామీ ఇచ్చారు.సందర్భానుసారంగా సమాజానికి అంకితభావంతో పనిచేయాలి అనేది జై భీమ్ సంస్థ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని అలాంటి లక్ష్యసాధనలో నిజాయితీ కలిగిన వ్యక్తులకు మాత్రమే అవకాశాలు లభిస్తాయని జై భీమ్ సంస్థతో కలిసి పని చేయగల ప్రతి ఒక్కరు ఆత్మ గౌరవాన్ని అంటిపెట్టుకొని జీవించాలనేది ప్రధాన ప్రామాణికంగా ముందుకు సాగుతున్నామన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు భారత రాజ్యాంగ రక్షణ కొరకు జై భీమ్ సంస్థ చేస్తున్న పోరాటం సమాజ శ్రేయస్సును కోరుకునే విధంగా ఉంటుందని గర్వంగా చెప్పదలచామన్నారు. రానున్నకాలంలో మరింత దృఢంగాను మరింత సంకల్పంతోనూ మరింత నీతి నిజాయితీ నిబద్ధతతోను పనిచేయగలమని ఆకాంక్షిస్తూ నాకు తెలంగాణ రాష్ట్ర ఎడిటర్స్ సంఘం అధ్యక్షునిగా అవకాశం కల్పించిన జాతీయ ఎడిటర్స్ కార్యవర్గానికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

**నియామక స్పందన వాటి వివరాలు.**

14 రాష్ట్రాల్లో రాష్ట్ర అధ్యక్షుల నియామకం, డాక్టర్ . బరిగెల శివ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.

ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ జాతీయ కోర్ కమిటీ జాతీయ కార్యవర్గం, దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో రాష్ట్ర అధ్యక్షులను నియమించడం ద్వారా, సంస్థను విస్తరించడానికి, మీడియా పరిశ్రమలో పనిచేస్తున్న పాత్రికేయులు, సంపాదకుల ప్రయోజనాలను బలోపేతం చేయడానికి కీలకమైన చర్యలు తీసుకున్నాయి. ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ అనేది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని ప్రింట్ మీడియా రంగంలో పనిచేస్తున్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన మీడియా కార్యకర్తలు, పాత్రికేయులు, సంపాదకుల సంస్థ. పాత్రికేయులు, సంపాదకుల ప్రయోజనాలు, గౌరవం,హక్కులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలనే లక్ష్యంతో ఈ సంఘం ఏర్పడింది. ప్రింట్ మీడియాలోని మీడియా కార్యకర్తలకు ఒక బలమైన వేదికను అందించడానికి మరియు జాతీయ స్థాయిలో వారి గొంతును సమర్థవంతంగా వినిపించడానికి ఈ సంస్థ కృషి చేస్తుంది. వివిధ రాష్ట్రాల్లో రాష్ట్ర అధ్యక్షుల ఎంపిక నియామకం కేవలం యోగ్యత, అనుభవం, సామర్థ్యం సంస్థాగత సామర్థ్యం ఆధారంగా మాత్రమే జరిగిందని సంఘం స్పష్టం చేసింది. కొత్తగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులు తమ తమ రాష్ట్రాలలో సంస్థను బలోపేతం చేయడానికి పాత్రికేయులు, సంపాదకుల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి సమర్థవంతంగా కృషి చేస్తారు.




**కొత్తగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు.**

1. ప్రభు లాల్ బైర్వా (రాజస్థాన్)
2. డాక్టర్ కమల్ కుజుర్ (పశ్చిమ బెంగాల్)
3. బిజ్యాన్ త్రిపుర (త్రిపుర)
4. డాక్టర్ బరిగెల శివ (తెలంగాణ)
5. సూర్య ధన్ చక్మా (మిజోరం)
6. శ్రీచౌ వష్ణ మంచే (అరుణాచల్ ప్రదేశ్)
7. గంగా షా (ఉత్తరాఖండ్)
8. ఘనశ్యామ్ యాదవ్ (ఛత్తీస్‌గఢ్)
9. ధరంచంద్ యాదవ్ (హిమాచల్ ప్రదేశ్)
10. పురాణ్ తమాంగ్ (సిక్కిం)
11. పవన్ గైక్వాడ్ (మహారాష్ట్ర)
12. అనిల్ కుమార్ సోని (మధ్యప్రదేశ్)
13. మహిత్ మహతో (జార్ఖండ్)
14. సురేష్ కుమార్ మౌర్య (ఉత్తర ప్రదేశ్)

**జాతీయ కార్యవర్గం నుండి అభినందనలు**

ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గౌరవనీయులు కోశాధికారి కరణ్ కుమార్ (కరణ్ కుమార్), జాతీయ కార్యదర్శి గౌరవనీయులు జితేంద్ర చౌదరి (జితేంద్ర చౌదరి), కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు గౌరవనీయులు సతీష్ ఆర్య (సతీష్ ఆర్య), కన్వీనర్ విష్ణు కోసరియా (ఉపాధ్యక్షుడు), మీడియా ఇన్‌చార్జ్ అడ్వకేట్ డా. ప్రమోద్ కుమార్ (డా. ప్రమోద్ కుమార్), జాతీయ కార్యవర్గ సభ్యులు భైరులాల్ మాలి. అవును, జాతీయ కార్యవర్గ సభ్యులు శంకర్ యాదవ్‌తో సహా యావత్ జాతీయ కార్యవర్గం, కొత్తగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తోంది. రాష్ట్ర అధ్యక్షులందరూ తమ సామర్థ్యాలను, అనుభవాన్ని మరియు సంస్థాగత నైపుణ్యాలను ఉపయోగించి, వారి వారి రాష్ట్రాలలో సంఘం కార్యకలాపాలను విస్తరిస్తారని, అలాగే పాత్రికేయులు,సంపాదకుల ప్రయోజనాల వాణిని బలంగా ముందుకు తీసుకువెళ్తారని జాతీయ కార్యవర్గం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తరపున, కొత్తగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులందరికీ హృదయపూర్వక అభినందనలు, ఉజ్వలమైన పదవీకాలం కోసం శుభాకాంక్షలు.

## రాజ్యాంగం-పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-ఓటు హక్కుపై జిల్లా సదస్సు



**విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి : పీడీఎస్‌యూ**

**హనుమకొండ,7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ఓటు హక్కుపై కాకతీయ విశ్వవిద్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తెలిపారు. ఈరోజు 8వ తేదీన కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగం--పార్లమెంటరీ ప్రజాస్వామ్యం--ఓటు హక్కు" అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యతపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మర్రి మహేష్ పిలుపునిచ్చారు.

# పూట గడవని వేతనం దేనికి

సకాలంలో అందని స్వల్ప జీతాలు
పండుగ పూట మానసిక వేదన
అనుభవించాల్సిందేనా
నాలుగు నెలలుగా జీతాల్లేవు..
పండుగ పూట పస్తులేనా?సాంఘిక సంక్షేమ గురుకుల
పార్ట్‌టైం టీచర్ల ఆవేదన జూన్‌లో డెమో ద్వారా విధుల్లో
చేరిన 574 మందికి అందని వేతనాలు
ఐఎఫ్ఎంఎస్ లో వివరాలు నమోదైన వారికే జీతాలు..
మిగిలిన వారికి ఎదురుచూపులు
వేతనాల పెంపుపై బోర్డు అజెండాతో చిగురించిన
ఆశలు

**హనుమకొండ,అక్టోబర్7 జై భీమ్ న్యూస్:-**

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ.. వారి బాగోగులు చూసుకుంటున్న పార్ట్‌టైం ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. 2026 జూన్‌లో డెమో ద్వారా ఎంపికై విధుల్లో చేరిన 574 మంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు వేతనాలు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

**ఐఎఫ్ఎంఎస్ లో నమోదైతేనే..**

డెమో ద్వారా కొత్తగా నియమితులైన పార్ట్‌టైం ఉపాధ్యాయుల్లో ఐఎఫ్ఎంఎస్ లో వివరాలు నమోదైన వారికి మాత్రమే జీతాలు అందుతున్నాయని, మిగిలిన వారికి వేతనాలు నిలిచిపోయాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కొత్తగా నియమితులైన వారి వివరాలను ఐఎఫ్ఎమ్ఎస్ లో నమోదు చేసి.. జీతాల బిల్లుల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, హెడ్ఆఫీస్, జెడ్ ఓ ల స్థాయిలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. వివరాల నమోదు, బిల్లుల తయారీ ప్రక్రియ సకాలంలో పూర్తయితే ఈ సమస్య తలెత్తేది కాదని అంటున్నారు. నెలల తరబడి జీతాలు లేకపోవడంతో ఇళ్ల అద్దెలు, కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, నిత్యావసరాల కోసం అప్పులు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

**వేతనాల పెంపుపై ఆశలు**

ఇదిలా ఉండగా.. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో పార్ట్‌టైం ఉపాధ్యాయుల వేతనాల పెంపు అంశాన్ని బోర్డు సమావేశ అజెండాలో పెట్టినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. దీంతో తమ వేతనాలు కూడా పెరుగుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఇతర సొసైటీలతో పోలిస్తే తమకు చాలా తక్కువ వేతనాలు అందుతున్నాయని పేర్కొంటున్నారు. మైనారిటీ గురుకులాల్లో జేఎల్ లకు రూ.36 వేల వరకు, పిజిటి లకు రూ.28 వేల వరకు వేతనం ఉండగా.. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో జేఎల్ లకు రూ.23,400, పిజిటి లకు రూ.18 వేలుగా ఉందని చెబుతున్నారు. ఇప్పటికే తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమకు వేతనాల పెంపు ప్రతిపాదన బోర్డు అజెండాలోకి రావడం కొంత ఊరటనిచ్చిందని అంటున్నారు. ఇతర సొసైటీలతో పోల్చి తగిన స్థాయిలో వేతనాలు పెంచాలని కోరుతున్నారు.

**దసరాకైనా జీతాలు ఇవ్వండి**

విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడం బాధాకరమని పార్ట్‌టైం ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఒకవైపు విద్యార్థుల బాధ్యతలు నిర్వర్తిస్తూ..మరోవైపు తమ కుటుంబాలను పోషించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, సంబంధిత జెడ్ఓ లు, హెడ్ఆఫీస్ అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. ఐఎఫ్ఎంఎస్ లో పెండింగ్‌లో ఉన్న వివరాలను నమోదు చేసి.. నాలుగు నెలలుగా నిలిచిపోయిన జీతాలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే బోర్డు సమావేశంలో వేతనాల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం మేము పనిచేస్తున్నాం. మా కుటుంబాల పరిస్థితిని కూడా అధికారులు అర్థం చేసుకోవాలి. కనీసం దసరా పండుగకైనా పెండింగ్ జీతాలు విడుదల చేయాలి. వేతనాల పెంపు ప్రతిపాదనను కూడా ఆమోదించి మాకు న్యాయం చేయాలి" అని పలువురు పార్ట్‌టైం ఉపాధ్యాయులు కోరుతున్నారు.


OFFICE OF THE SECRETARY
TELANGANA SOCIAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS
SOCIETY, HYDERABAD

CIRCULAR

Rc No ACD1/PTT/1/2025 Dated : 17.06.2026

Sub : TGSWREIS – Academic – I – Engaging part time teachers in the Regular sanctioned vacant posts in all TGSWR Institutions through the District Collectors for the academic year 2026-27 – Certain instructions issued – Reg.

Ref : 1.Lr.No. TSWRWS-GAD/9/2026, dated:06.06.2026 from the Secretary(FAC) to the Secretary Finance Department.
2.Lr.No.TSWRES-GAD/RECT/1/2025,dated:02.06.2026 fromthe Secretary(FAC) to Secretary to Government SCDD.
3.The cadre wise vacancy position submitted by the Zonal Officers for the academic year 2026-27.

* * * *

The attention of all the State officer, Multi Zonal Officers, Zonal Officers and Principals of TGSWR Institutions is invited to the subject and reference cited.

It is to inform that, the TGSWR Institutions have been reopened on 01.06.2026 and 15.06.2026 for intermediate and class V to X respectively for the academic year 2026-27.

Further, admissions into class V and backlog vacancies from class VI to IX admissions are provided in two phases for the academic year 2026-27 have been filled. For Intermediate 1st year admission are provided in Phase – I and the Phase – II is released on 15.06.2026. The reporting time for the Phase – II candidates is till 21.06.2026.

In view of the above, as per the data submitted by the Zonal Officers, there are 550 vacancies in various designations in all TGSWR Institutions. Therefore, all the Zonal Officers are hereby instructed to fill all the regular sanctioned posts vacant with part time teachers by approaching the District Collectors immediately. The details are as follows:

| S.No | Designation | No of vacancy |
|---|---|---|
| 1 | TGT | 106 |
| 2 | PGT | 105 |
| 3 | JL | 222 |
| 4 | DL | 40 |
| 5 | PET/PD | 19 |
| 6 | ART/Craft/Music | 31 |
| 7 | HS | 9 |
| 8 | Librarian | 18 |
| | TOTAL | 550 |

All the State Officer, Multi Zonal Officer and Zonal Officers are instructed to follow the instructions scrupulously and see that all the regular sanction posts vacant are filled with part time teachers without fail.

Sd/-
SECRETARY(FAC)
for SECRETARY

To
All the State Officer, Multi Zonal Officer and Zonal Officers.
Copy to all the Principals of TGSWR Institutions
Copy to file.

# జై భీమ్ న్యూస్ ఎఫెక్ట్





PROCEEDINGS OF THE PRINCIPAL, CKM GOVERNMENT ARTS & SCIENCE COLLEGE
DESHAIPET, WARANGAL.
Present: Prof. G. Poshaiah, M.A, P.hD.

Rc.No.302/CKM Govt. Arts & Science College,Warangal/Estt/2026.dated.07/10-2026.

Sub:- CKM Government Arts & Science College, Deshaipet, Warangal – Dr. P. Sateesh Kumar, Assistant Professor of Zoology, presently working on "On Duty Basis" at CKM Government Arts & Science College, Warangal Cancellation of ON Duty Basis - Reported to Parent College i.e. Government Degree college, Bhadrachalam, Bhadrachalam Kothagudem District –Relieving Orders -Issued.

Ref:-TheCCE,TG,Hyderabad.FileNo.CCE-SER3/ALGS/7/2026-ALGS, I/1219393/2026,dt.06-10-2026

***

With reference to the subject above reference 1st read above, Dr. P. Satheesh Kumar, Assistant Professor of Zoology, presently working on "On Duty Basis" at CKM Government Arts & Science College, Warangal is hereby cancellation On-Duty basis and individual is reposted to his parent college i.e. Government Degree College, Bhadrachalam, Bhadrachalam Kothagudem District.

Hence, the incumbent has been relieved on 07-10-2026 AN with instructions to report at Government Degree College, Bhadrachalam, Bhadrachalam Kothagudem District, immediately submit compliance report at CKM Govt. Arts & Science College, Warangal

Sr.Asst. Supdt.

PRINCIPAL 7/10/26.
PRINCIPAL
CHANDA KANTHAIAH MEMORIAL
GOVERNMENT ARTS & SCIENCE COLLEGE
Deshaipet, Warangal -506 006. T S

Copy to

1. Dr.P.Sateesh Kumar, Assistant Professor of Zoology, Government Degree College, Bhadrachalam, Bhadrachalam Kothagudem. District, presently working at CKM Government Arts & Science College, Warangal.
2. The Commissioner of Collegiate Education, T.G. Hyderabad for Kind information.
3. The Principal, Government Degree College, Bhadrachalam, Bhadrachalam Kothagudem District.
4. The Hon'ble Collector & District Magistrate, Warangal. Warangal District.
5. Copy to Stock File.

Received 7/10/2026 (AN) 4.20 PM

సీకేఎం కళాశాల వివాదానికి తెర..
విద్యార్థినుల ఫిర్యాదులపై విచారణ..
కలెక్టర్ కమిటీ పరిశీలన, అధికారుల విచారణ అనంతరం
కీలక పరిణామం
'ఆన్ డ్యూటీ' రద్దు చేసి భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ
కళాశాలకు .

**వరంగల్ , 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని చారిత్రక సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొంతకాలంగా వివాదానికి కేంద్రంగా మారిన జంతుశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పూజారి సతీష్ కుమార్‌ను కళాశాల నుంచి రిలీవ్ చేసి, ఆయన మాతృ కళాశాల అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలం, కొత్తగూడెం జిల్లాకు తిరిగి పంపించారు. సతీష్ కుమార్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించారని, వివిధ రకాలుగా భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపిస్తూ గతంలో అందిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా అధికారుల దృష్టికి విషయం వెళ్లినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులపై కలెక్టర్ కమిటీ ఏర్పాటు చేయగా, ఆర్డీవో స్థాయి అధికారులు కళాశాలకు వచ్చి విచారణ నిర్వహించినట్లు, షీ టీమ్స్ సైతం విద్యార్థినులతో మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించినట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

**విచారణల అనంతరం కీలక ఉత్తర్వులు**

ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా కళాశాల ప్రిన్సిపాల్ జారీ చేసిన ఉత్తర్వులు కీలకంగా మారాయి. 2026 అక్టోబర్ 6న కాలెజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సూచనల మేరకు సతీష్ కుమార్ "ప్రత్యేక విధుల ప్రాతిపదికన " పై సికేఎం కళాశాలలో పనిచేసే ఏర్పాటును రద్దు చేశారు. అనంతరం 2026 అక్టోబర్ 7న మధ్యాహ్నం ఆయనను సికేఎం కళాశాల నుంచి రిలీవ్ చేసి, మాతృ కళాశాలైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలంలో విధుల్లో చేరాలని ఆదేశించారు. అయితే, అందుబాటులో ఉన్న రిలీవింగ్ ఉత్తర్వుల్లో సతీష్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలు లేదా విచారణలో తేలిన అంశాలపై తుది నిర్ధారణను ప్రస్తావించలేదు.

**విద్యార్థులకు ఫోన్లు చేశారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలి**

తమపై ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కొంతమంది విద్యార్థులకు సతీష్ కుమార్ ఫోన్ చేసి, విద్యార్థినుల నుంచి తనకు అనుకూలంగా సాక్ష్యాలు చెప్పించాలని కోరినట్లు కూడా కొందరు ఆరోపిస్తున్నారు. అలాగే కొంతమంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి తనకు అనుకూలంగా నివేదికలు ఇవ్వాలని బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలపైనా క్షేత్రస్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

**'కళాశాలకు ఊరట' అంటున్న విద్యార్థులు**

పూజారి సతీష్ కుమార్‌ను కళాశాల నుంచి రిలీవ్ చేయడంపై కొంతమంది విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జై భీమ్ న్యూస్ కథనాల ప్రభావము..!**

జై భీమ్ లో వచ్చే ప్రత్యేక కథనాల ఎఫెక్ట్ వల్ల కలెక్టర్ కమిటీ వేయడం కమిటీ రిపోర్ట్ వల్ల పూజారి సతీష్ ఆన్ డ్యూటీని రద్దు పరచడం చకచకా జరిగిపోయాయి. ఇది జై భీమ్ ఎఫెక్ట్ గా పాఠకులకు తెలియజేయడం జరుగుతుంది.

కళాశాల అక్రమార్కులపై
ప్రత్యేక కథనం..... అతి త్వరలో...

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమన్నా

కుటుంబ సభ్యులతో కలిసి సుప్రభాత సేవలో పాల్గొన్న
సినీనటి
సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్న తమన్నా
దర్శనం ఎంతో తృప్తిగా, ప్రత్యేకంగా అనిపించిందని
వ్యాఖ్య
రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం
అందించిన పండితులు
ప్రస్తుతం హిందీ, తమిళ చిత్రాలతో బిజీగా ఉన్న నటి

తిరుమల, అక్టోబర్ 7: సినీనటి తమన్నా బుధవారం తెల్లవారుజామున తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆమె స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో కనిపించిన తమన్నా భక్తులను ఆకట్టుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తన అనుభూతిని పంచుకున్నారు. చాలా రోజుల తర్వాత స్వామివారిని దర్శించుకున్నానని, దర్శనం ఎంతో బాగా జరిగిందని చెప్పారు. తిరుమలకు వస్తే ఎంతో ఆనందంగా, ప్రశాంతంగా ఉంటుందని, చిన్నప్పటి నుంచి తిరుమలకు వస్తున్నప్పటికీ బుధవారం జరిగిన దర్శనం లాంటి అనుభూతి ఎప్పుడూ కలగలేదని తెలిపారు. ఈ దర్శనాన్ని ఎంతో తృప్తిగా, అదృష్టంగా భావిస్తున్నానని, అందరి కోసం ప్రార్థించానని పేర్కొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు తమన్నాకు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా తమన్నాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సినిమాలతో బిజీగా ఉండే తమన్నా, కొంత విరామం దొరికినప్పుడు ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శిస్తుంటారు. తెలుగులో ఆమె చివరిసారిగా 'ఓదెల 2' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం హిందీ, తమిళ ప్రాజెక్టులపై ఆమె ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

# కొత్త బాధ్యతలపై పలువురి అభినందనలు

తెలంగాణ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర
అధ్యక్షురాలిగా తస్లీమా మహమ్మద్






**హనుమకొండ, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా తస్లీమా మహమ్మద్ ఎన్నిక కావడంతో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వివిధ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన బాధ్యతలు స్వీకరించిన తస్లీమా మహమ్మద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం సంఘం మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా తనపై అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తస్లీమా మహమ్మద్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, తన కార్యాలయ , తన శ్రేయోభిలాషులందరూ ఉద్యోగులు పాల్గొని రాష్ట్ర అధ్యక్షురాలిగా నూతన బాధ్యతలు స్వీకరించిన తస్లీమా మహమ్మద్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మానసిక దివ్యాంగుల పిల్లలతో బతుకమ్మ సంబరాలు

పిల్లల ఆనందం మనసుకు ఎంతో సంతృప్తినిచ్చింది
డాక్టర్ అనితా రెడ్డి







**హనుమకొండ, 7అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మానసిక దివ్యాంగుల పిల్లలతో కలిసి నిర్వహించడం ఎంతో ఆనందాన్ని, మనసుకు సంతృప్తిని ఇచ్చిందని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో, డాక్టర్ అనితా రెడ్డి నేతృత్వంలో హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌస్ సమీపంలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలు, సిబ్బంది కలిసి బతుకమ్మలను పేర్చి ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అనితా రెడ్డి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. ఇతర పండుగల్లో దేవతలను పూలతో పూజిస్తే, బతుకమ్మలో పూలనే అమ్మవారిగా భావించి ఆరాధించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహిళలు తమ పసుపు, కుంకుమలను కాపాడే తల్లిగా గౌరమ్మను కొలుస్తారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ అని అన్నారు. పండుగ సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ వేడుకలను నిర్వహించామని, ఆశ్రమంలోని మానసిక దివ్యాంగులైన పిల్లలకు ఆనందాన్ని పంచాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. పిల్లలు ఉత్సాహంగా కోలాటాలు ఆడుతూ, నృత్యాలు చేస్తూ, బతుకమ్మ పాటలు పాడటం ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీయూ ప్రవీణ్, సుచరిత, వసుధ, హరిత, భార్గవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరుస్తోంది: ప్రియాంక ఖర్గే



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని కర్ణాటక రాష్ట్ర హోం మంత్రి ప్రియాంక ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. ఎస్ఐఆర్ జాబితా నుంచి దళితులు, గిరిజనులు, మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర హోం మంత్రి ప్రియాంక ఖర్గే పిలుపునిచ్చారు. బెంగళూరులోని లిడ్కర్ భవన్‌లో కర్ణాటక దళిత సంఘర్ష్ సమితి–భీమశక్తి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం, కోమాలో పూనా ఒప్పందం" అనే ఒకరోజు సదస్సు ప్రారంభోత్సవంలో అతను పాల్గొని మాట్లాడుతూ, బీజేపీ సంఘ్ పరివార్ శక్తులు ఎస్ఐఆర్ సాకుతో ప్రజాస్వామ్య పునాదులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, వారి ప్రయత్నాలు బయటపడటంతో వారు నిశ్శబ్దమయ్యాయని అన్నారు. బీజేపీ ఏదో ఒక విధంగా రాజ్యాంగాన్ని మార్చి, మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని, అందులో భాగంగానే ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించిందని ఆయన ఆరోపించారు. కాషాయ పార్టీ యొక్క ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను దళితులు, ఆదివాసులు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఆయన సూచించారు. దళిత సంఘర్ష సమితి–భీమ శక్తి రాష్ట్ర అధ్యక్షుడు మదేశ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా మనకు విముక్తి లభించలేదని, ఎందుకంటే బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన పవిత్ర గ్రంథంలోని రాజ్యాంగాన్ని కాలానికి అనుగుణంగా సవరించవచ్చని అనుకుంటున్నారు కానీ దళిత వ్యతిరేకులు రాజ్యాంగాన్ని దశలవారీగా మార్చి మన హక్కులను లాక్కోవడానికి ప్రణాళిక రచిస్తున్నారని అన్నారు. యువత మేల్కొనకపోతే దళితులకు భవిష్యత్తు లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు హెబ్బాల వెంకటేష్, సాదరమంగల ఎస్.కె. వెంకటేష్, చిక్కనారాయణ, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, మహేంద్ర మాంకాళి, న్యాయవాదులు విక్రమ్, శీగేహల్లి మునియల్లప్ప, కైకొండరహల్లి వెంకటేష్, బి.ఎన్. నారాయణస్వామి, బీదర్ మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైత్యభూమిలో అంబేద్కర్‌కు ఏఐవైఎఫ్ నేతల ఘన నివాళులు

**చైత్యభూమిని సందర్శించి అంబేద్కర్‌కు నివాళులు**
**సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం**
**అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం చిరస్మరణీయం**
**అంబేద్కర్ ఆలోచనలు ప్రజాస్వామ్యానికి నేటికీ మార్గదర్శకం**
**రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి**



**ముంబై, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్):**

ముంబై దాదర్‌లోని చైత్యభూమిని ఏఐవైఎఫ్ నాయకులు బుధవారం సందర్శించి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమన్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీకాంత్, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. ధర్మేంద్ర చైత్యభూమిలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ తన జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం కోసం పోరాడారని తెలిపారు. అణగారిన, అణచివేయబడిన వర్గాల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు దేశ ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయ సాధనకు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగ విలువలను పరిరక్షించడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## చేగువేరా వర్ధంతి సభ గోడపత్రికల ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆవరణలో గోడపత్రికల ఆవిష్కరణ**
**ఈ నెల 9న జిల్లా కోర్టు సమీపంలో వర్ధంతి సభ**
**న్యాయవాదుల ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ**
**చేగువేరా అభిమానులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపు**
**సభను విజయవంతం చేసి నివాళులు అర్పించాలని నిర్వాహకుల విజ్ఞప్తి**




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్):**

క్యూబా విప్లవ వీరుడు డాక్టర్ చేగువేరా 59వ వర్ధంతి సభకు సంబంధించిన గోడపత్రికలను బుధవారం రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. 'ఏజెన్సీ టైగర్' కీర్తిశేషులు ముత్యాల రాయుడు మిత్రమండలి, మేడా మహా మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న రాజమహేంద్రవరం జిల్లా కోర్టు సమీపంలో వర్ధంతి సభ నిర్వహించనున్నారు. సీనియర్ న్యాయవాది రావిపాటి రాధాకృష్ణ, పేదూరి అంబేద్కర్, గంటా వరప్రసాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు తదితర న్యాయవాదులు గోడపత్రికలను ఆవిష్కరించారు. చేగువేరా అభిమానులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో హాజరై వర్ధంతి సభను విజయవంతం చేసి నివాళులు అర్పించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది మేడా శ్రీనివాస్, రంపచోడవరానికి చెందిన న్యాయవాది పాపారావు అలియాస్ సంతోష్ కుమార్ సౌజన్యంతో ఈ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కేయూ విద్యా విభాగ పరిశోధక విద్యార్థి పి. లక్ష్మారెడ్డికి డాక్టరేట్

**కేయూ క్యాంపస్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగ పరిశోధక విద్యార్థి పి. లక్ష్మారెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. పి. లక్ష్మారెడ్డి "ఆంధ్రప్రదేశ్‌లో బాలికల విద్య కోసం సర్వశిక్షా అభియాన్ ద్వారా చేపట్టిన జోక్యాలపై అధ్యయనం" అనే అంశంపై విద్యా విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్. మహేందర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన డాక్టర్ పి. లక్ష్మారెడ్డిని కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## పెండింగ్ చలానా మొత్తాలను రేపటిలోగా జమ చేయాలి

**రూ.8.29 లక్షలు ప్రభుత్వ ఖాతాకు జమ చేయకపోతే నిబంధనల మేరకు చర్యలు**



**రాజమహేంద్రవరం, 7 అక్టోబర్ 2026 , (జై భీమ్ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లాలో ఏపీ సేవా పోర్టల్‌కు సంబంధించిన రూ. 8,29,419 చలానా మొత్తాలు ప్రభుత్వ ఖాతాకు జమ కాకుండా పెండింగ్‌లో ఉన్నట్లు జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె. రత్న కుమారి తెలిపారు. పెండింగ్ మొత్తాలను అక్టోబర్ 8లోగా తప్పనిసరిగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు చలానా పెండింగ్ మొత్తాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించినట్లు రత్న కుమారి తెలిపారు. 2022 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు రూ. 1,42,302, 2026 జనవరి 1 నుంచి అక్టోబర్ 7 వరకు మరో రూ. 6,87,117 ప్రభుత్వ ఖాతాకు జమ కావాల్సి ఉందని వెల్లడించారు. నిర్ణీత గడువులోగా మొత్తాలను జమ చేయని సిబ్బందిపై నిబంధనల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అదనంగా వసూలు చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చలానాల వసూళ్లు, ప్రభుత్వ ఖాతాలో జమ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

## ప్రగతి, పీఎంజీ ప్రాజెక్టుల పెండింగ్ అంశాలపై సమీక్ష

**దేవాదుల సహా పలు ప్రాజెక్టుల పురోగతిపై అధికారుల సమీక్ష**

**వరంగల్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలోని ప్రగతి, పీఎంజీ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలపై బుధవారం ఢిల్లీ నుంచి కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ సమన్వయ కార్యదర్శి మనోజ్ గోవిల్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న నీటిపారుదల, రైల్వే తదితర ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టులకు సంబంధించి వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వాయు కాలుష్య నియంత్రణకు సమగ్ర కార్యాచరణ

**నల్గొండ 16వ వార్డుకు జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు**



**హైదరాబాద్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో వాయు కాలుష్య నియంత్రణ, వాయు నాణ్యత మెరుగుదల కోసం వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వాయు నాణ్యత పర్యవేక్షణ కమిటీ చైర్మన్ అహ్మద్ నదీమ్ తెలిపారు. బుధవారం సచివాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కమిటీ కన్వీనర్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వాయు నాణ్యత మెరుగుదలకు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. హైదరాబాద్‌లో పీఎం10 స్థాయిలు 86 నుంచి 80కు, సంగారెడ్డిలో 87 నుంచి 78కు తగ్గినట్లు అధికారులు వెల్లడించారు. వాయు నాణ్యత పర్యవేక్షణకు 13 నిరంతర పర్యవేక్షణ కేంద్రాల ఏర్పాటు, రోడ్డు ధూళి నియంత్రణ, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, పచ్చదనం పెంపు, పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జాతీయ స్వచ్ఛ వాయు సర్వేక్షణలో నల్గొండలోని 16వ వార్డు జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించి రూ. 20 లక్షల పురస్కారం పొందడంపై కమిటీ హర్షం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, గన్‌ఫౌండ్రీ, సంగారెడ్డిలోని 31వ వార్డులు కూడా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాయి. 2026--27 ఆర్థిక సంవత్సరానికి నల్గొండ, సంగారెడ్డి జిల్లాలకు జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం కింద మొత్తం రూ. 7.25 కోట్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. రవాణా, మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయం తదితర శాఖల సమన్వయంతో కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి పేర్కొన్నారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 2027 వరల్డ్‌కప్ తర్వాత కోహ్లీ రిటైర్ అవ్వడా? ఇంగ్లండ్ మాజీ స్టార్ సంచలన కామెంట్స్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2027 వన్డే వరల్డ్‌కప్ తనకు చివరిదని కోహ్లీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ తర్వాత కూడా కోహ్లీ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పకపోవచ్చని పనేసర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవల వన్డేల్లో కోహ్లీ 15 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈ సందర్భంగా కోహ్లీ ఆటపై పనేసర్ ప్రశంసలు కురిపించాడు. అతడిలో ఆటపై ఆకలి, దూకుడు, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ తనను ఆకట్టుకుంటున్నాయని చెప్పాడు. కోహ్లీ శిక్షణ చూస్తే తాను కూడా జిమ్‌కు వెళ్లాలనిపిస్తుందని పేర్కొన్నాడు. "విరాట్‌లో ఇప్పటికీ పరుగులు చేయాలనే ఆకలి చాలా ఉంది. ప్రతి మ్యాచ్‌ను ఎంతో తీవ్రతతో ఆడతాడు. ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యం ఇస్తాడు. చుట్టూ ఉన్న వారిని కూడా ప్రోత్సహిస్తాడు. 10–15 మ్యాచ్‌లే మిగిలి ఉన్నాయని భావిస్తే ప్రతి మ్యాచ్‌ను ప్రత్యేకంగా చూస్తాం. కోహ్లీ కూడా ప్రస్తుతం అదే మైండ్‌సెట్‌తో ఆడుతున్నాడు. ప్రతి బంతికి తన వంద శాతం ఇస్తున్నాడు. అందుకే వరల్డ్‌కప్ తర్వాత అతడు రిటైర్ అవుతాడని నాకు అనిపించడం లేదు. అతడి నుంచి ఇంకా చాలా క్రికెట్ చూడొచ్చు" అని పనేసర్ చెప్పాడు. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపైనా పనేసర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ గొప్ప ఆటగాడని, అతడికి ప్రపంచకప్ జట్టులో అవకాశం ఇవ్వాలని అన్నాడు. రోహిత్ క్రీజులో కుదురుకుంటే విధ్వంసకరంగా బ్యాటింగ్ చేయగలడని పేర్కొన్నాడు. "రోహిత్ అద్భుతమైన ఆటగాడు. అతడు ఫామ్‌లోకి వస్తే బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను చిత్తు చేయగలడు. భారత్‌కు అతడి లాంటి నాణ్యమైన ఆటగాడు అవసరం" అని పనేసర్ చెప్పాడు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక





### 'జీరో ఫాటాలిటీ' లక్ష్యంగా ప్రత్యేక చర్యలు.. తెలంగాణలో ఏడు జిల్లాలపై ప్రత్యేక దృష్టి: డీజీపీ సీవీ ఆనంద్

**హన్మకొండ, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాద మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు 'జీరో ఫాటాలిటీ' లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అధిక ప్రమాదాలు జరుగుతున్న 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో తెలంగాణలో మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాలను ఎంపిక చేశారు. ఆయా జిల్లాల్లో ప్రమాదాలకు ప్రధాన కారణాలను విశ్లేషించి, మరణాలను తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని డీజీపీ సూచించారు. ఈ అంశంపై డీజీపీ సీవీ ఆనంద్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి బుధవారం డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సేఫ్‌లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంపిక చేసిన ఏడు జిల్లాల కలెక్టర్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్ల పోలీస్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తదితర అధికారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఏటా సుమారు 1.75 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో ఏటా 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని, ప్రమాద మరణాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ప్రమాదాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనికి సంబంధించి త్వరలో జీవో వెలువడుతుందని తెలిపారు. 2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన ఈ - దార్ గణాంకాల ఆధారంగా తెలంగాణలో ఎంపిక చేసిన ఏడు జిల్లాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. ఆయా జిల్లాల్లో మొత్తం 48 కీలక రోడ్డు ప్రమాద కారిడార్లు, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మరణాలు నమోదైన 230 ప్రాధాన్య-1 ప్రమాద ప్రాంతాలు, 220 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 183 కీలక పాదచారుల ప్రమాద ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 14 కీలక ప్రమాద కారిడార్లు ఉండగా, రంగారెడ్డి జిల్లాలో 98 ప్రాధాన్య ప్రమాద ప్రాంతాలు, 99 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 66 పాదచారుల ప్రమాద ప్రాంతాలు ఉన్నట్లు కార్యాచరణ ప్రణాళికలో గుర్తించారు. ప్రతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలు, ఏ సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనే పూర్తి సమాచారాన్ని మార్గదర్శక్ పోర్టల్, డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని డీజీపీ సూచించారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించడం ద్వారా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలు, సమయాలు, రహదారి నిర్మాణం, ఇంజినీరింగ్ లోపాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు '4ఈ' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. వాహనదారులు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు రహదారుల్లోని లోపాలను గుర్తించి సరిదిద్దడం, ట్రాఫిక్ నిబంధనల అమలును కఠినతరం చేయడం, ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ ఎలక్ట్రానిక్ డిజిటల్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈ - దార్)లో పూర్తి వివరాలను నమోదు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. ప్రమాదాలు, గాయపడిన వారి వివరాలు తదితర సమాచారాన్ని మార్గదర్శక్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రమాద ప్రాంతాల జియో-ట్యాగ్ ఫొటోలను కూడా పోర్టల్ డ్యాష్‌బోర్డులో నమోదు చేసే అవకాశం ఉందని వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలను కూడా ఈ సందర్భంగా అధికారులు పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం హనుమకొండ-వరంగల్ నగరంలో పార్కింగ్ సమస్య పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టడంలో భాగంగా పార్కింగ్, నో-పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సంబంధిత అధికారులను ఆదేశించారు. నో-పార్కింగ్ ప్రాంతాల్లో స్పష్టమైన సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారులపై లేన్ మార్కింగ్, ముఖ్యమైన జంక్షన్ల వద్ద జీబ్రా క్రాసింగ్, అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నవంబర్ 3న చెన్నైలో జరగనున్న సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు, రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు, మరణాలు అధికంగా నమోదవుతున్న ఏడు జిల్లాల్లో చేపడుతున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ ఆదేశించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను, ముఖ్యంగా ప్రమాద మరణాలను గణనీయంగా తగ్గించేందుకు పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశం అనంతరం జరిగిన సమీక్షలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, నేషనల్ హైవేస్ వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేష్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎన్‌హెచ్ ఈఈ కిరణ్ కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, జిల్లా రవాణాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్‌ఈ రాజ్ కుమార్, సిటీ ప్లానర్ రవీంద్ర రెడేకర్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ చేరాలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ తగాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వ శిక్షణ

- గ్రామస్థాయిలోనే సామరస్యంగా సమస్యల పరిష్కారం
- ఐదు గ్రామాల నుంచి ముగ్గురు చొప్పున స్థానిక మధ్యవర్తుల ఎంపిక
- రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం
- ఇరుపక్షాల మధ్య సయోధ్య సాధించే విధానాలపై శిక్షణ
- ప్రజల సమయం, ఖర్చు ఆదా చేయడమే లక్ష్యం: న్యాయ సేవాధికార సంస్థ





**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్):**

గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తే చిన్నచిన్న తగాదాలను న్యాయస్థానాలను ఆశ్రయించకుండానే సామరస్యంగా పరిష్కరించేందుకు మధ్యవర్తులకు శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యార్లగడ్డ శ్రీలక్ష్మి తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో రెండు రోజుల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహించే ఈ శిక్షణను తమిళనాడుకు చెందిన సీనియర్ శిక్షకురాలు సుదర్శన సుందర్ అందిస్తున్నారు. 'తగాదాలు లేని గ్రామీణ భారతదేశం' కార్యక్రమంలో భాగంగా ఐదు గ్రామాలను ఎంపిక చేసి, ప్రతి గ్రామం నుంచి ముగ్గురు స్థానిక మధ్యవర్తులను గుర్తించినట్లు శ్రీలక్ష్మి తెలిపారు. శ్రీరంగాపట్నం, ఇమ్మిడివరప్పాడు, మర్లావ, రామేశ్వరం, గోకివాడ గ్రామాల నుంచి మధ్యవర్తులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రెండో రోజు మధ్యవర్తిత్వ ప్రక్రియ, సమస్యల పరిష్కార పద్ధతులు, ఇరుపక్షాల మధ్య సయోధ్య సాధించే విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ స్వచ్ఛందంగా, గోప్యంగా, సుహృద్భావ వాతావరణంలో కొనసాగుతుందని, తద్వారా న్యాయస్థానాల్లో వ్యాజ్యాల సంఖ్య తగ్గడంతో పాటు ప్రజల సమయం, ఖర్చు ఆదా అవుతుందని శ్రీలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మానవ జీవన శ్రేయస్సు శాస్త్రంతోనే సాధ్యం

### బయోటెక్నాలజీ భవిష్యత్ మానవ మనుగడకు కీలకం కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**కేయూ క్యాంపస్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**





మానవ జీవన శ్రేయస్సు, అభివృద్ధి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతోనే సాధ్యమవుతుందని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు "ఆధునిక జీవసాంకేతిక విజ్ఞానం--సవాళ్లు, అవకాశాలు" ప్రారంభ సమావేశం బుధవారం జరిగింది. జీవసాంకేతిక విజ్ఞాన విభాగాధిపతి డాక్టర్ టి. శాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి విద్యార్థులు, పరిశోధకులు, బోధనా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధితో వ్యాధుల నివారణ, నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. జీవసాంకేతిక విజ్ఞానం ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, సుస్థిర అభివృద్ధికే పరిమితం కాకుండా భవిష్యత్‌లో మానవ మనుగడకు కూడా కీలకంగా మారుతుందని అన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసిందని గుర్తుచేశారు. రానున్న మూడు దశాబ్దాల్లో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపులో జీవసాంకేతిక రంగం కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. తెలంగాణలో శిక్షణ పొందిన నిపుణులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల పాఠ్యాంశాలను ప్రాజెక్టు ఆధారిత, సాంకేతికత ఆధారిత అభ్యసనంతో అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో వ్యాపార సృజనకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వ జీవశాస్త్ర విధానం--2030 కూడా ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో రూసా నిధులతో జీవసాంకేతిక విజ్ఞానం, జీవశాస్త్రాలు, ఔషధ శాస్త్ర విభాగాలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు ఉపకులపతి వెల్లడించారు. కే--హబ్ ద్వారా విద్యార్థులకు విస్తృతంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

#### పరిశోధనతో పాటు ఉద్యోగిత పెరగాలి

కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ సంచాలకుడు డాక్టర్ గిరిధర్ పర్వతం కీలక ఉపన్యాసం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిగా తాను గర్విస్తున్నానని, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. గత రెండు దశాబ్దాల్లో అనేక ఆవిష్కరణలు జరిగినప్పటికీ సృజనాత్మకతను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యతో పాటు పరిశోధన, సృజనాత్మకతపై దృష్టి సారించాలని కోరారు.

#### నూతన పరిశోధనలకు ప్రోత్సాహం

కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి గత ఉపకులపతులు, ఆచార్యులు చేసిన కృషి విశిష్టమైనదని అన్నారు. జీవసాంకేతిక రంగంలో నూతన పరిశోధనలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ జీవసాంకేతిక విజ్ఞాన విభాగం రజతోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం, కేయూ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగం కావడం అభినందనీయమన్నారు. సదస్సుకు దేశవ్యాప్తంగా పరిశోధకులు, శాస్త్రవేత్తల నుంచి పెద్ద సంఖ్యలో పరిశోధనా పత్రాలు రావడం సంతోషకరమని తెలిపారు.

#### ఐదు ప్రధాన సమావేశాలు

సదస్సు అధ్యక్షులు, నిర్వహణ కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సులో ఐదు ప్రధాన సమావేశాలతో పాటు పరిశోధనా పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశోధనా పత్రాల సంక్షిప్త వివరాలతో కూడిన సంగ్రహాలను కూడా విడుదల చేసినట్లు చెప్పారు. సమన్వయకర్త డాక్టర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జీవసాంకేతిక విజ్ఞాన విభాగం ఆధ్వర్యంలో 2010, 2016, 2023 సంవత్సరాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి






**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వరంగల్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ**

**పోచమ్మ మైదాన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు కొనసాగిన ర్యాలీ**

**ఎన్నికల ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్**

**ఓటు హక్కు పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిస్తాం: కాంగ్రెస్ నేతలు**

**ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాలి**

**వరంగల్, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్):**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ సర్కిల్ నుంచి కాశీబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణకు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణితో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత పవిత్రమైనదని అన్నారు. ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమిస్తారని తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వరంగల్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్‌తో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల, డివిజన్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా మైనారిటీ మహిళలకు సంక్షేమ ఫలాలు

**స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే నాయిని**





**హనుమకొండ,7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 200 మంది అర్హులైన ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, మహిళలు, రైతులు, కార్మికులు, మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా పరిగణిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**మైనారిటీ మహిళలకు ఆర్థిక చేయూత**

ఇందిరా మహిళా మైనారిటీ యోజన కింద వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 55 మంది ఒంటరి ముస్లిం మైనారిటీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. దూదేకుల, ఫకీర్ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు 100 శాతం రాయితీతో ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్హులను గుర్తించి త్వరితగతిన పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని స్వయం ఉపాధి కోసం సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని నాయిని సూచించారు. సంక్షేమ పథకాలు కేవలం ఆర్థిక సహాయం కాకుండా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు దోహదపడాలని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మైనారిటీ మత పెద్దలు, నాయకుల సూచనలు తీసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా దరఖాస్తుల స్వీకరణ నుంచి లబ్ధిదారుల ఎంపిక వరకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రీ ఆర్డీ క్యాంప్ ఎంపికలు

**150 మంది వాలంటీర్లలో నలుగురు ఎంపిక.. రాష్ట్రస్థాయి శిబిరానికి అవకాశం**



**కేయూ క్యాంపస్,7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం--2027కు సంబంధించిన ఎంపికలు బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ సేవా పథకం హైదరాబాద్ ప్రాంతీయ సంచాలకుడు సైదా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. దేశ సేవలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ ఎంపికల్లో కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన సుమారు 150 మంది వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు కలిపి నలుగురు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన నలుగురు వాలంటీర్లు నవంబర్ 10 నుంచి 19 వరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జరిగే ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరంలో ఐదు రాష్ట్రాలకు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొంటారని వివరించారు. ప్రీ రిపబ్లిక్ డే శిబిరంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు 2027 జనవరిలో న్యూఢిల్లీలో రాష్ట్రపతి సమక్షంలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక రిపబ్లిక్ డే పరేడ్ శిబిరంలో పాల్గొనే అవకాశం లభిస్తుందని ఆచార్య ఈసం నారాయణ తెలిపారు. జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రాంతీయ అధికారి ఎన్. సంజయ్ కుమార్, కార్యక్రమ అధికారులు, జాతీయ సేవా పథకం కార్యాలయ సిబ్బంది, వాలంటీర్లు పరశురాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్మృతి మంధానకు కెప్టెన్సీ.. హర్మన్‌ప్రీత్ స్పందన ఇదే!

**స్మృతి చేతిలో జట్టు భద్రంగా ఉందన్న మాజీ సారథి**

**దశాబ్దానికి పైగా కొనసాగిన కెప్టెన్సీ ప్రస్థానానికి వీడ్కోలు**

**ఆటను ఆస్వాదిస్తూ బ్యాటింగ్‌పై మరింత దృష్టి పెట్టేందుకే నిర్ణయం**

**స్మృతికి పూర్తి మద్దతు.. తమ మధ్య మంచి అవగాహన ఉందని స్పష్టీకరణ**

**మరిన్ని ట్రోఫీలు గెలవాలన్న ఆకలి ఇంకా తీరలేదన్న హర్మన్‌ప్రీత్**



భారత మహిళల క్రికెట్ జట్టు సురక్షితమైన చేతుల్లోనే ఉందని, కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన స్మృతి మంధాన జట్టును విజయపథంలో ముందుకు నడిపిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని మాజీ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్కొంది. దశాబ్దానికి పైగా జట్టును నడిపించిన తాను ఇప్పుడు కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నానని, స్మృతికి తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేసింది. సుదీర్ఘకాలంగా స్మృతితో తనకు ఉన్న అనుబంధం, అవగాహన జట్టుకు మరింత మేలు చేస్తుందని అభిప్రాయపడింది. అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు హర్మన్‌ప్రీత్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2012లో తొలిసారి పగ్గాలు చేపట్టిన ఆమె తన నాయకత్వంలో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించింది. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ నిర్ణయం వెనుక ఏదో ఒక టోర్నమెంట్ ఫలితం కారణం కాదని, చాలాకాలంగా ఆలోచించి తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని ఆమె స్పష్టం చేసింది. ఐఏఎన్ఎస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ హర్మన్‌ప్రీత్ తన మనసులోని మాటలను పంచుకుంది. దశాబ్దానికి పైగా కెప్టెన్సీ బాధ్యతను గౌరవంగా భావించానని, జట్టు ప్రయోజనాలకే ఎప్పుడూ పెద్దపీట వేశానని తెలిపింది. ఇప్పుడు తన ఆటను మరింతగా ఆస్వాదించడంతో పాటు బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాలని, కుటుంబం, స్నేహితులతో గడిపేందుకు సమయం కేటాయించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. అయితే సీనియర్ ప్లేయర్‌గా, మెంటార్‌గా తన అనుభవంతో జట్టుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొంది. కొత్త కెప్టెన్ స్మృతి మంధానతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ, తమ కెరీర్‌లోని కీలక దశలను కలిసి చూశామని, శిక్షణ నుంచి వీడియో గేమ్స్ ఆడటం వరకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని చెప్పింది. తమ మధ్య బలమైన అవగాహన ఉందని, ఇప్పుడు స్మృతి కెప్టెన్సీలో తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపింది. కెప్టెన్సీ వల్ల వ్యక్తిగత బ్యాటింగ్‌పై ప్రభావం పడిందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ, కెప్టెన్‌గా కొన్నిసార్లు వ్యక్తిగత లక్ష్యాలను పక్కన పెట్టి జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తుందని చెప్పింది. తన బ్యాటింగ్‌ను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదని, అయితే ఇప్పుడు మరింత స్వేచ్ఛగా, స్పష్టతతో తన పాత్రను నిర్వర్తించాలనుకుంటున్నానని పేర్కొంది. వన్డే ప్రపంచకప్ గెలవాలన్న తన చిరకాల కల నెరవేరిందని, అందుకే ఎలాంటి విచారం లేకుండా సంతృప్తిగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపింది. కెప్టెన్సీ బాధ్యత ముగిసినా క్రికెటర్‌గా తన ప్రయాణం కొనసాగుతుందని, తనలో నాయకత్వ లక్షణాలు ఎప్పటికీ ఉంటాయని హర్మన్‌ప్రీత్ చెప్పింది. దేశం కోసం మరిన్ని ట్రోఫీలు గెలవాలన్న ఆకలి ఇంకా తీరలేదని, అభిమానుల ప్రేమ, మద్దతుతో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తానని, జట్టుకు అవసరమైనప్పుడు బంతితోనూ రాణించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**“ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి” - వరంగల్ సీపీ ఎన్. శ్వేత**




**వరంగల్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో అక్టోబర్ నెలను సైబర్ మోసాలపై అవగాహన కల్పించే నెలగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్ సందేశాలు, ఈ-మెయిల్స్ లేదా అనుమానాస్పద లింకులు వచ్చినప్పుడు “ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి” అనే విధానాన్ని పాటించాలని సూచించారు. కేవైసీ, బ్యాంక్ ఖాతా నిలిపివేత, లాటరీ, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై భారీ లాభాలు వంటి పేర్లతో వచ్చే మోసపూరిత కాల్స్, సందేశాలను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ కొనుగోళ్లలో భారీ రాయితీలు, అతి తక్కువ ధరల పేరుతో వచ్చే నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ చిరునామా, విక్రేత వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. ఒటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం లేదా డెబిట్ కార్డు వివరాలు, సీవీవీ, పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోరాదని స్పష్టం చేశారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, అత్యవసరంగా డబ్బు పంపాలని ఒత్తిడి చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, కమిషనరేట్ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం అందించడమే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం లక్ష్యం






**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**హసన్‌పర్తిలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం**
**విద్యార్థులతో కలిసి అల్పాహారం భుజించిన ఎమ్మెల్యే, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హసన్‌పర్తి, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలకు రాకుండా వారికి ప్రతిరోజూ పౌష్టికమైన అల్పాహారం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలకు వస్తున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి పౌష్టికాహారం అందించేందుకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా రోజువారీ మెనూ ప్రకారం ఇడ్లీ, మిల్లెట్స్, పూరి, ఉప్మా తదితర పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందని, సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు డ్రాపౌట్లను పూర్తిగా నివారించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, భోజన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించేలా ప్రభుత్వం అవసరమైన సదుపాయాలను కల్పిస్తోందన్నారు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు పాఠశాల పేరును నిలబెట్టాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. హసన్‌పర్తిలోని ఇదే పాఠశాలను రూ. 6.80 కోట్ల నిధులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 35 ఎకరాల్లో స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించనున్నామని, త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్మాణానికి ఫౌండేషన్ వేయనున్నట్లు వెల్లడించారు. స్పోర్ట్స్ స్కూల్‌లో ఇండోర్ స్టేడియంతో పాటు హాకీ, షటిల్, బాక్సింగ్ తదితర క్రీడలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరై ఉప్పరపల్లి క్రాస్ వద్ద నిర్మాణ దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా పౌష్టికమైన అల్పాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరై చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. కరిక్యులంతో పాటు 6 నుంచి 10వ తరగతి వరకు వర్క్‌బుక్‌లు అందుబాటులో ఉన్నాయని, ఖాన్ అకాడమీ తదితర విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యకరమైన మెనూ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి కూర్చొని అల్పాహారం భుజించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ తమతో కలిసి కూర్చొని అల్పాహారం తీసుకోవడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో సుమన వాణి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



# బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..

**బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!**
**పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానన్న కేంద్ర మంత్రి**
**బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందని వ్యాఖ్య**
**పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని స్పష్టీకరణ**
**కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**
**'ఓట్ చోరీ.. సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ**

**కరీంనగర్, అక్టోబర్ 7:**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని, తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని చెప్పారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవా జ్యోతి' ర్యాలీలో బండి సంజయ్ మాట్లాడారు. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపైనా బండి సంజయ్ స్పందించారు. 'ఓట్ చోరీ.. సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్‌ను ప్రధానిగా ప్రతిపాదించినప్పటికీ నెహ్రూను ప్రధానిని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదని, కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని సూచించిన బండి సంజయ్, 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదని అన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.



# కె. బాలగోపాల్ స్మారకార్థం 16వ ఎండోమెంట్ ఉపన్యాసం

**"బాలగోపాల్ రచనల ప్రాసంగికత"పై ప్రముఖుల ప్రసంగాలు**




**కేయూ క్యాంపస్, 7 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ అధ్యాపకులు, మానవ హక్కుల ఉద్యమకారులు దివంగత డా. కె. బాలగోపాల్ స్మారకార్థం 16వ ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో అక్టోబర్ 8న ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఆచార్య జి. హరగోపాల్, సమాచార సాంకేతిక నిపుణులు, మానవ హక్కుల వేదిక కార్యకర్త తల్లా రోహిత్ వక్తలుగా పాల్గొంటారు. "బాలగోపాల్ రచనల ప్రాసంగికత" అనే అంశంపై వక్తలు ప్రసంగించనున్నారు. బాలగోపాల్ రచనలు, ఆయన సామాజిక దృక్పథం, మానవ హక్కుల పట్ల ఆయన చేసిన కృషికి సంబంధించిన అంశాలపై కార్యక్రమంలో చర్చ జరగనుంది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి సభ్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, సిబ్బంది హాజరుకావాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆహ్వానించారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి: వరంగల్ సీపీ ఎన్. శ్వేత**
**అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింకులపై అప్రమత్తత అవసరం**
**కేవైసీ, లాటరీ, ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో వచ్చే మోసాలకు దూరంగా ఉండాలి**
**ఆన్‌లైన్ కొనుగోళ్లలో నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి**
**సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి**

**వరంగల్, అక్టోబర్ 7 (జై భీమ్ న్యూస్):**

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో అక్టోబర్ నెలను సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించే నెలగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను సీపీ ఎన్. శ్వేత ఆవిష్కరించారు. ఫోన్ కాల్స్, సంక్షిప్త సందేశాలు, వాట్సాప్ సందేశాలు, ఈ-మెయిల్స్ లేదా అనుమానాస్పద లింకులు వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి అనే విధానాన్ని పాటించాలని సూచించారు. కేవైసీ వివరాలు నవీకరించాలంటూ, బ్యాంకు ఖాతా నిలిపివేస్తామంటూ, లాటరీలో భారీ మొత్తంలో డబ్బు వచ్చిందంటూ, ఉద్యోగాలు కల్పిస్తామంటూ, పెట్టుబడులపై భారీ లాభాలు వస్తాయంటూ వచ్చే మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మవద్దని హెచ్చరించారు. ఆన్‌లైన్ కొనుగోళ్ల సమయంలో భారీ తగ్గింపులు, అతి తక్కువ ధరల పేరుతో ఆకర్షించే నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వస్తువులను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ చిరునామా, విక్రేత వివరాలు, చెల్లింపు విధానం వంటి అంశాలను పూర్తిగా పరిశీలించి, ధృవీకరించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. అత్యంత కీలకమైన బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఒకసారి వినియోగించే రహస్య సంకేతాలు, ఏకీకృత చెల్లింపు విధానాల రహస్య సంఖ్యలు, ఏటీఎం లేదా డెబిట్ కార్డు వివరాలు, కార్డు వెనుక ఉండే భద్రతా సంఖ్య, రహస్య సంఖ్యలు, పాస్‌వర్డ్‌లు వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయకూడదన్నారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, అత్యవసరంగా డబ్బులు పంపాలని ఒత్తిడి చేసే వ్యక్తుల మాటలను నమ్మవద్దని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే బాధితుల డబ్బును నిలిపివేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులతో పాటు ప్రజల అప్రమత్తత కూడా ఎంతో కీలకమని సీపీ ఎన్. శ్వేత అన్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను అవలంబిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించి, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్‌లైన్ ఆఫర్లకు దూరంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, వృద్ధులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్‌రావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, కమిషనరేట్ పరిపాలనా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ఆగదన్న రేవంత్‌రెడ్డి.. ఢిల్లీ పోలీసుల తీరుపై అసహనం

**రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**రాహుల్‌ను కలిసేందుకు వెళ్లిన రేవంత్‌రెడ్డిని అడ్డుకున్న పోలీసులు**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుందని వెల్లడి**
**ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపణ**
**ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:**

ఢిల్లీలో రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ఆయన అప్రజాస్వామికంగా అభివర్ణించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలో సీఈసీకి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసనలో రాహుల్ గాంధీ సహా పలువురు విపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రాహుల్ గాంధీని కలిసేందుకు రేవంత్‌రెడ్డి కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, వారిని లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని వివక్షాపూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా పావుగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడబోవని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఇండియా కూటమి నేతలు వరుసగా నిరసనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం జంతర్ మంతర్ వైపు వెళుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తా సంస్థలు తెలిపాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాధిక 'డెలివరీ బాయ్'.. రిలీజ్ డేట్ వచ్చేసింది!

**లియో శివకుమార్, రాధికా శరత్ కుమార్ నటించిన 'డెలివరీ బాయ్'**

**అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల**

**తల్లిని కాపాడుకునేందుకు ఓ డెలివరీ బాయ్ చేసే పోరాటమే కథ**

**దర్శకుడు నాని దర్శకత్వంలో తెరకెక్కిన ఎమోషనల్ యాక్షన్ డ్రామా**

**కేవలం 42 రోజుల్లోనే షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రం**

రాధిక శరత్ కుమార్, లియో శివకుమార్, బ్రిగిడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'డెలివరీ బాయ్' విడుదల తేదీ ఖరారైంది. నాని దర్శకత్వం వహిస్తున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ 'సరిగమ తమిళ్' తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల తేదీ పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు నాని గతంలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తల్లిని కాపాడుకోవడం కోసం ఓ డెలివరీ బాయ్ చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన హీరో, తన తల్లిని రక్షించుకోవడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తుంది" అని ఆయన వివరించారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. చెన్నై, కోయంబత్తూర్‌లలో కేవలం 42 రోజుల వ్యవధిలోనే మొత్తం చిత్రీకరణను ముగించడం విశేషం. షూటింగ్ పూర్తయిన వెంటనే డబ్బింగ్ సహా పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ చిత్రంలో దుష్యంత్, కాళీ వెంకట్, బోస్ వెంకట్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశాసి క్రియేషన్స్ పతాకంపై అముత లియోనీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుందరమూర్తి సంగీతం అందిస్తుండగా, ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నంద మణి వాసగం సంభాషణలు, వసంత్ ఎడిటింగ్ అందిస్తున్నారు.




# మలయాళ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ .. ఓటీటీలో!

**మలయాళం నుంచి మరో ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్**

**ప్రధానమైన పాత్రలో పార్వతీ తిరువోతు**

**క్రితం నెలలో విడుదలైన సినిమా**

**ఈ నెల 9వ తేదీ నుంచి స్ట్రీమింగ్**

**'నెట్ ఫ్లిక్స్'లో అందుబాటులోకి**



మలయాళంలో సూపర్ హిట్ అనిపించుకున్న ఒక సినిమా ఇప్పుడు ఓటీటీ ద్వారా ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతోంది. ఆ సినిమా పేరే 'ప్రథమ ద్రుష్ట్యా కుట్టక్కర్'. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సినిమా ఇది. పార్వతీ తిరువోతు ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి, షహద్ నిలంబూర్ దర్శకత్వం వహించాడు. సెప్టెంబర్ 11వ తేదీన ఈ సినిమా అక్కడి థియేటర్లలో భారీస్థాయిలో విడుదలైంది. గట్టిపోటీని తట్టుకుని నిలబడి హిట్ టాక్ తెచ్చుకుంది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అవుతోంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్టుగా అధికారికంగా ప్రకటించారు. పార్వతీ తిరువోతుతో పాటు మాథ్యూ థామస్ .. విజయ రాఘవన్ .. సిద్దార్థ్ భరత్ కనిపించనున్నారు. ముజీబ్ మజీద్ అందించిన నేపథ్య సంగీతం కనెక్ట్ అవుతుందని అంటున్నారు. ఈ సినిమాలో 'అలీనా అబ్రహం' అనే కానిస్టేబుల్ పాత్రలో పార్వతీ తిరువోతు కనిపించనుంది. ఈ కథ పోలీస్ స్టేషన్ లో పోలీసుల చుట్టూ తిరుగుతుంది. పోలీస్ స్టేషన్ లో పోలీసుల కారణంగా ఒక నేరం జరుగుతుంది. ఆ నేరం తమ వలన జరిగిందనే విషయం బయటపడనీయకుండా పోలీసులు ఆధారాలు దొరక్కుండా చేయాలనుకుంటారు. వాళ్ల ప్లాన్ ఫలిస్తుందా? అనేది మిగతా కథ. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందనేది చూడాలి మరి,.

# విమానాల కాక్‌పిట్ భద్రతపై సోనూ సూద్ కీలక సూచన

**షైదుబాయ్ ఘటన నేపథ్యంలో భద్రతా ప్రమాణాలు పెంచాలన్న అభిప్రాయం**

**అత్యవసర పరిస్థితుల్లో కాక్‌పిట్ తెరిచేందుకు సిబ్బందికి ప్రత్యేక కోడ్ ఉండాలని ప్రతిపాదన**

**ఈ అదనపు భద్రతా పౌర ప్రాణాలు కాపాడుతుందని సోనూ సూద్ వ్యాఖ్య**



ప్రముఖ నటుడు సోనూ సూద్ విమానయాన భద్రతకు సంబంధించి ఓ కీలక సూచన చేశారు. ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో జరిగిన దాడి ఘటన నేపథ్యంలో, కాక్‌పిట్ భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో బయటి నుంచి కాక్‌పిట్ డోర్ తెరిచేందుకు వీలుగా ఒక ప్రత్యేక విధానాన్ని పరిశీలించాలని విమానయాన సంస్థలకు సూచించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ చేశారు. "అత్యవసర పరిస్థితిలో కాక్‌పిట్‌లోని పైలట్లు తలుపు తెరవలేని స్థితిలో ఉంటే, బయట ఉన్న సిబ్బంది సహాయం చేయడానికి వీలుగా ఒక ప్రత్యేక ఎమర్జెన్సీ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. అత్యంత కట్టుదిట్టమైన నిబంధనల మధ్య, నియమిత సిబ్బందికి మాత్రమే ఈ కోడ్‌ను అప్పగించాలి. ఈ అదనపు భద్రతా పౌర ప్రాణాలను కాపాడగలదు. దీనిపై చర్చ జరగాలి" అని సోనూ సూద్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై కో-పైలట్ కాక్‌పిట్‌లోనే గొడ్డలితో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కెప్టెన్ తీవ్రంగా గాయపడగా, విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ దాడిని యూఏఈ అధికారులు ఉగ్రవాద చర్యగా పరిగణిస్తున్నారు. ఇలాంటి ఘటనలు విమానయాన భద్రత ప్రమాణాలు ఎప్పటికప్పుడు మెరుగుపడాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని సోనూ సూద్ అన్నారు. ఆయన చేసిన ఈ సూచన ప్రస్తుతం విమానయాన రంగంలో కాక్‌పిట్ భద్రతా ప్రోటోకాల్స్‌పై జరుగుతున్న చర్చకు మరింత బలాన్నిచ్చింది.

# మైసూరులో కీలక షెడ్యూల్.. 'దాదా' షూటింగ్‌లో తిరిగి అడుగుపెట్టిన బాలయ్య

**గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బాలకృష్ణ**

**'దాదా' సినిమా షూటింగ్‌లో తిరిగి చేరిన హీరో**

**గోపీచంద్ మలినేని దర్శకత్వం**

**ఈ చిత్రంలో మనోజ్, కాజల్ కీలక పాత్రలు**

**క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న సినిమా విడుదల**



నటసింహం నందమూరి బాలకృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన, దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా' షూటింగ్‌లో పాల్గొన్నారు. కర్ణాటకలోని మైసూరులో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విరామం తీసుకున్న బాలకృష్ణ, ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో తిరిగి చిత్రీకరణలో చేరారు. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం.. మైసూరులో జరుగుతున్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైంది. ఇందులో ప్రధానంగా టాకీ పార్ట్‌తో పాటు బాలకృష్ణ, ఇతర ముఖ్య నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా నిర్మాణంలో ఒక ముఖ్యమైన దశ పూర్తవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. బాలకృష్ణ పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావడంతో చిత్ర యూనిట్‌లో కొత్త జోష్ నెలకొంది. గతంలో కాకినాడలో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ కండరానికి స్వల్ప గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఒక చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సెట్స్‌కు తిరిగి వస్తారని అభిమానులకు భరోసా ఇచ్చింది. చెప్పినట్టుగానే, ఆయన ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో షూటింగ్‌లో చేరారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'దాదా'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణను పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపిస్తూ, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా పదునైన సంభాషణలు రాస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్న కియారా, సిద్ధార్థ్

**రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నట్లు ప్రకటించిన కియారా-సిద్ధార్థ్**

**ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యేక ఫొటోతో శుభవార్తను పంచుకున్న జంట**

**గతేడాది జూలైలో వీరికి జన్మించిన కుమార్తె సారాయా**



బాలీవుడ్ స్టార్ జంట కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. తాము రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తమ కుమార్తె సారాయా చేతులతో పాటు, తమ చేతులను కలిపి ఉంచి, మధ్యలో ఓ జత చిన్నారి బూట్లను పట్టుకున్న అందమైన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "మరోసారి గొప్ప బహుమతితో మేం ఆశీర్వదించబడ్డాం. మా హృదయాలు ప్రేమ, కృతజ్ఞతతో నిండిపోయాయి" అని ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. వీరి మొదటి గర్భం గురించి ప్రకటించినప్పుడు కూడా ఇలాంటి ఫొటోనే పంచుకోవడం విశేషం. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది. 2021లో వచ్చిన 'షేర్షా' సినిమా షూటింగ్ సమయంలో ప్రేమలో పడిన కియారా, సిద్ధార్థ్ 2023 ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో ఘనంగా వివాహం చేసుకున్నారు. వీరికి 2025 జూలై 15న మొదటి సంతానంగా కుమార్తె సారాయా మల్హోత్రా జన్మించింది. మరోవైపు, ఈ వార్త తెలియగానే చిత్ర పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఫిల్మ్‌మేకర్ కరణ్ జోహార్ "లవ్ లవ్ యూ" అని కామెంట్ చేయగా... నటులు కరీనా కపూర్ ఖాన్, అతియా శెట్టి, భూమి పెడ్నేకర్, డిజైనర్ మనీష్ మల్హోత్రా వంటి ప్రముఖులు ఈ జంటకు అభినందనలు తెలిపారు.